PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 92 | 18 శనివారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు


## నాలుగు జిల్లాల్లో చెదురుమొదురుగా నమోదు

## పూణే ల్యాబ్ కు జన్యుక్రమ విశ్లేషణ నిమిత్తం 5 నమూనాలు

## జులై ఒకటి నుంచి దేశవ్యాప్తంగా339 కోవిడ్ కేసుల నమోదు

**అమరావతి, జులై 17(ప్రజా సీమ)**

రాష్ట్రంలో కొవిడ్ కేసులు చెదురుమొదురుగా బయటపడ్డాయి జూన్ 26 నుంచి జులై 16 వరకు మొత్తం 12 మంది కోవిడ్ వైరస్ బారిన పడ్డారు. వీరిలో నలుగురు మృతి చెందారు. వీరికి అంతకుముందే తీవ్రమైన బీపీ, షుగర్, కిడ్నీ, ఇతర తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది తొలి కొవిడ్ కేసు జూన్ 26న కడప జిల్లాలో నమోదైంది. జులై 1 నుంచి 16 వరకు మరో 11 కేసులు బయటపడ్డాయి. వీరిలో ఇద్దరు కొవిడ్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా మెలిగినవారుగా గుర్తించారు. మొత్తం కేసుల్లో కడప జిల్లాలో అత్యధి,కంగా ఎనిమిది నమోదయ్యాయి. గుంటూరు లో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున వెలుగుచూశాయి. ఇవన్నీ వేర్వేరు మండలాలు, ప్రాంతాల్లో నమోదైనవేనని.. ఒకేచోట కేసులు గుంపుగా బయటపడలేదని వీర పాండియన్ తెలిపారు జూన్ 26 నుంచి జులై 15 వరకు రాష్ట్రంలో 67 మందికి కొవిడ్ పరీక్షలు నిర్వహించగా 11 మందికి పాజిటివ్‌గా తేలింది. కాకినాడ జిల్లాకు చెందిన మరోకరికి తమిళనాడులోని




మిగతా 2లో




# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం

- రుణ వితరణ కార్యక్రమంతో వ్యాపారవేత్తలుగా సామాన్యులు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి నిర్మాలాసీతారామన్ సహకారం
- కూటమి వచ్చాక రుణాల రీ- షెడ్యూల్‌తో రూ.1538 కోట్లు ఆదా
- నరసరావుపేట రుణ వితరణ మేళాలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వివిధ వర్గాలకు రూ.3,216 కోట్లు పంపిణీ చేసిన సీఎం, కేంద్ర మంత్రి

**నరసరావుపేట, జూలై 17(ప్రజా సీమ)**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగ స్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వకార ణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వా ములన్నారు.

మిగతా 2లో




# హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం

**(ప్రజా సీమ)**

భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్–సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ...మిగతా 2 లో...

- భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి
- తొలి రైతులను జెండా ఊపి ప్రారంభించిన మోడీ
- అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ

# మాది ఇన్వెస్టర్ల ఫ్రెండీ ప్రభుత్వం

## -రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**అమరావతి, జులై 17 (ప్రజా సీమ)**




భారత్ టెక్స్ –2026 ఈవెంట్ లో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మొదటి రోజు బిజీగా గడిపారు. పలువురు జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల రాకకు, పరిశ్రమల స్థాపనకు తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని, ఇన్వెస్టర్లకు ఫ్రెండీ ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామంటూ, ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత కోరారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల కొనుగోలుకు సంబంధించి పలు ఆర్డర్లు సైతం చేనేత, జౌళి శాఖకు వచ్చాయి. ఈ నెల 14 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అతిపెద్ద అంతర్జాతీయ టెక్స్‌టైల్ ప్రదర్శన భారత్ టెక్స్ –2026 ప్రారంభమైన విషయం తెలిసిందే.

# స్థానిక ఎన్నికల పై జగన్ కొత్త ప్రణాళిక..!

## స్థానికాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగన్

## వ్యూహాత్మకంగా అడుగులు

**(ప్రజా సీమ)**



ఏపీలో స్థానిక ఎన్నికలకు వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాపకంగా తీసుకుని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. కూటమి నేతలు ఇప్పటికే సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. పోటీ పైన కొత్త ఫార్ములా సిద్ధం చేస్తున్నారు. తాము బలం ఉన్న చోట పోటీ చేస్తామని జనసేన నేత మనోహర్ ప్రకటించారు. ఇటు మాజీ సీఎం జగన్ సైతం ఈ సారి స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. మారుతున్న సమీకరణాల వేళ ఈ ఎన్నిక ల్లో కొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ఇదే సమయంలో పార్టీ నేతలకు పెను బాధ్యతలు అప్పగించారు. సెప్టెంబర్ చివరి వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ముందుగా మున్సిపల్ ఆ తరువాత పంచాయితీ ఎన్నికలను నిర్వహించేలా

# అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

## దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకం: లోకేశ్

**మంగళగిరి,జూలై17(ప్రజా సీమ)**



దేశ సర్వతోముఖాభివృద్ధికి రైల్వేలు ఎంతో కీలకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కనెక్టివిటీ పెరిగితేనే ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సరికొత్త హంగులతో మంగళగిరి రైల్వేస్టేషన్‌ను పునర్వ్యవస్థీకరించారు. రూ.12.56 కోట్ల భారీ వ్యయంతో ఆధునికీకరణ చేశారు. శుక్రవారం ఈ స్టేషన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



# నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు ఘనస్వాగతం

**అమరావతి, జులై 17(ప్రజా సీమ)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తమ నివాసానికి వచ్చిన నిర్మాలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. భేటీ అనంతరం ఆయనతో కలిసి నరసరావుపేట పర్యటనకు బయలుదేరారు. నరసరావుపేట లో వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్× కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఇచ్చిన అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభించారు. బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసారు. వివిధ రంగాల్లోని లబ్దిదారులకు రుణ వితరణ కార్యక్రమంలో భాగంగా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంకు హాజరయ్యారు.

ప్రజాసీమ

# 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని సుల్తాన్పూర్, ఐలాపూర్, పటాన్ చెరులో బీఎల్వోలు నిర్వహిస్తున్న సర్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. సర్ ప్రక్రియపై బీఎల్వోలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శిబిరాల వద్ద వివిధ పార్టీలకు చెందిన వారు ఉండటాన్ని గమనించి.. మీకు పార్టీ నుంచి గుర్తింపు కార్డులు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం అయిందని తెలిపారు. పీఎల్వో, బీఎల్వోల సహకారంతో సర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే.. సూపర్ వైజర్‌లను అడిగి తీసుకోవాలన్నారు.

# మాది ఇన్వెస్టర్ల ఫ్రెండీ ప్రభుత్వం

## -రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ఈ టెక్స్ ఈవెంట్లో రాష్ట్రానికి చెందిన టెక్స్ టైల్స్ ఉత్పత్తుల అమ్మకాలే లక్ష్యంగా మంత్రి సవిత రెండ్రోజుల పర్యటనకు గురువారం ఢిల్లీ చేరుకున్నారు. మొదటి రోజు పలువురు జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, కొనుగోలుదారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రపంచ ప్రఖ్యాత గాంచిన వివిధ ప్రాంతాల చేనేత వస్త్రాల ప్రాముఖ్యత తో పాటు ఆయా వస్త్రాల తయారీలో కలంకారీ నైపుణ్యం వినియోగంపైనా వారికి వివరించారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెట్టుబడుల స్థాపనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వివరించారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతానికి పైగా ఏపీకే తరలొస్తున్నాయన్నారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నెలకొల్పేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అండగా ఉంటున్నారన్నారు. తమది ఇన్వెస్టర్లకు ఫ్రెండ్లీ ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టంచేశారు. భారత్ టెక్స్ 2026లో ఏర్పాటు చేసిన ఏపీ పెవిలియన్ కు విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత ఉత్పత్తుల కొనుగోలుకు పలువురు జాతీయ, అంతర్జాతీయ కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలపై కలంకారీ చీరలు, ఇతర ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రంలో 12 కొవిడ్ కేసులు

మొదటిపేజీ తరువాయి

వేలూరు సీఎంసీలో నిర్వహించిన పరీక్షలో వైరస్ నిర్ధారణైంది.కొవిడ్ పాజిటివ్‌గా తేలినవారిలో కడప జిల్లాకు చెందిన ముగ్గురు, కాకినాడ జిల్లాకు చెందిన ఒకరు మృతి చెందారు. వీరందరికీ ముందునుంచే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది. వైరస్ జన్యు స్వరూపాన్ని గుర్తించేందుకు ఐదు నమూనాలను జులై 9న పుణెలోని జాతీయ వైరాలజీ సంస్థకు జన్యుక్రమ విశ్లేషణ కోసం పంపించారు. ప్రస్తుతం ముగ్గురు స్వీయ గృహ నిర్బంధంలో ఉన్నారు. ఇద్దరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో ముగ్గురు కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందు జాగ్రత్తలు పాటించాలని, వైద్యులు, ఆసుపత్రులు సిబ్బందిని అప్రమత్తం చేశామని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండియన్ తెలిపారు కడప ,8గుంటూరు ,2విశాఖపట్నం ,1కాకినాడ , 1మొత్తం కేసులు: 12మరణాలు: 4స్వీయ గృహ నిర్బంధం: 3ఆసుపత్రుల్లో చికిత్స: 2కోలుకున్నవారు: 3 అత్యధికంగా కేరళ రాష్ట్రంలో కేసులు నమోదు దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి ఇప్పటివరకు 339 కోవిడ్ కేసులు రికార్డ్ అయ్యాయి. కేరళ రాష్ట్రంలో 115, కర్ణాటక రాష్ట్రంలో 64, మహారాష్ట్ర లో 43, తమిళనాడులో 39, అండమాన్ లో 18, ఢిల్లీలో 18, రాజస్థాన్లో 12, ఇతర రాష్ట్రాల్లో మరికొన్ని కేసులు నమోదు అయ్యాయి.

# మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు మంచినీరు

సింగూర్, మంజీర జలాశయాల్లో నీటి నిల్వలు వేగంగా తగ్గుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపడుతోంది. మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు మళ్లించేందుకు సుమారు 4 కిలోమీటర్ల కొత్త పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు లభించాయి. ఈ పనులను 50 నుంచి 60 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశిరచారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగినా నగరంలో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ జల వనరులను వినియోగించేందుకు జలమండలి కార్యాచరణ చేపట్టింది. అలాగే నగరానికి అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, రోజువారీ అవసరాలు, భవిష్యత్ డిమాండ్‌పై సమగ్ర అంచనా వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అమృత్ పథకంలో మంగళగిరి స్టేషన్ ఆధునీకరణ

ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక, సామాజిక ప్రగతిలో రైల్వేశాఖ కీలకపాత్ర పోషిస్తోంది. దేశాన్ని ఏకం చేసే ఏకైక అతిపెద్ద సంస్థ రైల్వే మాత్రమే. గతంలో రైల్వే వ్యవస్థలో తీవ్ర ఆలస్యాలు, భద్రతా లోపాలు ఉండేవి. కానీ నేడు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో 'కవచ్' ఆటోమేటిక్ ప్రొటెక్షన్ వంటి అత్యాధునిక సిస్టమ్స్‌తో దేశంలో అపూర్వమైన రైల్వే విప్లవం నడుస్తోంది. మంగళగిరి నియోజకవర్గానికి రైల్వే పరంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ మరిన్ని రైళ్లు ఆగేలా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ చూపాలని కోరుతున్నా. మంగళగిరిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక పథకం తీసుకురావాల్సిన అవసరముంది. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే కలిసికట్టుగా పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించడానికి నేడు మంగళగిరి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు చూడాలని సీఎం చంద్రబాబే స్వయంగా కుప్పం నేతలకు చెప్పారు. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. దీనికోసం రైల్వే, రోడ్డు, ఎయిర్ లైన్ రవాణా వ్యవస్థల అనుసంధానం ఎంతో అవసరం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా వేగంగా అభివృద్ధి చేస్తున్నాం. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాల వైపు చూడాల్సిన అవసరం లేకుండా చేస్తాం' అని లోకేశ్ అన్నారు.

# మోడీ పాలనతో సంక్షోభంలో దేశం

అదే బీజేపీ 12 సంవత్సరాల పాలనలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. 2020 కరోనా సమయంలో లాక్ డౌన్ పెట్టి మూడు నల్ల చట్టాలని తీసుకొచ్చారని తెలిపారు. ఢిల్లీలో సంవత్సరం పైగా జరిగిన రైతు ఉద్యమం ఫలితంగా ఈ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మళ్లీ ఈ నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు జూలై 29న ఢిల్లీలో సంయుక్త కిసాన్ సభ ట్రేడ్ యూనియన్లు వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సదస్సు నిర్వహించనున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న అన్ని రాష్ట్రాల్లో కార్మిక కర్షక ఐక్యతతో పది లక్షల మందితో జైల్ బరో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో 736 మంది రైతులు చనిపోయారని తెలిపారు. అమెరికా, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాల నుండి పత్తి, సోయాబీన్ ఇతర పంటల దిగుమతులపై సుంకాలను తగ్గించారని దీని కారణంగా దేశంలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూజిలాండ్ నుండి పాలు దిగుమతి చేసుకోనున్నారని, అప్పుడు దేశంలోని రైతుల పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు పోరాడాలని పిలుపునిచ్చారు.

# హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం


ఈ ప్రాజెక్ట్‌లో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడ్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఒధనం లేకుండా 1,175 కి.మీ. త్వరలోనే కల్కా–శిమ్లా వంటి సాంస్కృతిక వారసత్వ రైల్వే లైన్‌లోనూ హైడ్రోజన్ పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్ రైళ్లు.. పైన ఉండే కరెంటు తీగల నుంచి విద్యుత్‌ను తీసుకుంటాయి. ఇక, సంప్రదాయ డీజిల్ రైలు ఇంజిన్లు ఇంధనాన్ని మండించి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. హైడ్రోజన్ రైలు సొంతంగామో ధ్య రసాయన చర్య జరుగుతుంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తవుతుంది. హైడ్రోజన్‌ను ట్యాంకుల రూపంలో రైలు మోసుకెళుతుంది. ఆక్సిజన్‌ను పరిసరాల్లోని గాలి నుంచి సేకరిస్తుంది. ఇలా ఉత్పత్తయిన విద్యుత్.. రైలులోని ట్రాక్షన్ మోటార్లకు శక్తిని అందిస్తుంది. అవి చక్రాలను నడుపుతాయి. దీని ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఇది గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది శుద్ధ ఇంధన పరిజ్ఞానం. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. ఇందులో దహనచర్య జరగదు. అందువల్ల హానికారక పొగ, కర్బనఉద్గారాలు వెలువడవు. ధ్వని కూడా తక్కువే. రైల్లోని నాన్‌స్టాప్ వెంటిలేషన్ వ్యవస్థ.. గాలి ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూస్తుంది. అందువల్ల ఏదైనా లీకేజీ తలెత్తినా అది గాల్లోకి వెళ్లి, పలుచబడిపోతుంది. ప్రమాదాన్ని గుర్తిస్తే.. ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థ తనంతట తాను హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది. ఈ రైల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. అవి హైడ్రోజన్ లీకేజీలు, వేడి, మంటలు, పొగ వంటి ముప్పులపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచుతాయి. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సెకన్లలోనే అప్రమత్తం చేస్తాయి. భద్రతకు ప్రాధాన్యమిస్తూ లోకోపైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. లోకో పైలట్ ఎదుట ఉండే ఒక స్క్రీన్.. అన్ని అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

# త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు.. కీలక ప్రయోగానికి ఆర్బీఐ సిద్ధం..!

ఈ నోట్లు ఎక్కువ కాలం మన్నడమే కాకుండా నీరు, మురికి వంటి వాటికి త్వరగా పాడవవు. ఇప్పటికే ఆస్ట్రేలియా, యూకే, కెనడా వంటి దేశాల్లో ఇవి విజయవంతంగా చలామణిలో ఉన్నాయి. గతంలో 2012–14 మధ్య కాలంలోనే ఆర్బీఐ ఈ ప్రతిపాదన చేసినప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు మళ్లీ ఈ అంశంపై దృష్టి సారించిన కేంద్ర బ్యాంక్, ఏటీఎంలలో వీటి అనుకూలత వంటి సాంకేతిక అంశాలను పరిశీలిస్తూ పైలట్ ప్రాజెక్టుకు సిద్ధమవుతోంది. అయితే, దీనిపై ఆర్బీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

మొదటిపేజీ తరువాయి




రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ –షెడ్యూలు చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పారిశ్రావి ుకవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం. మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం." అని సీఎం వివరించారు. "మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయి. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. బ్యాంకింగ్ లో నిర్మలా సీతా రామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్ లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6 జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతాం." అని ముఖ్యమంత్రి అన్నారుదేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేతయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (ఆఅఅః) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరఫున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు

# దమ్ముపేట కోర్టు సమస్యలు పరిష్కరించండి

ఖమ్మం,జూలై17(ప్రజా సీమ)

జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో న్యాయమూర్తులు జస్టిస్ జె.శ్రీనివాసరావు, జస్టిస్ కె.శరత్‌లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట కోర్టులో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దమ్మపేట కోర్టులో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, తీవ్రంగా ఉన్న కోర్టు ఉద్యోగుల కొరతను నివారించాలని వారు కోరారు. అలాగే దమ్మపేటలో నూతనంగా సబ్ కోర్టు ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని, అలాగే కోర్టు ఆవరణలో న్యాయదేవత విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేశారు. బార్ అసోసియేషన్ సభ్యుల వినతులపై జస్టిస్ జె.శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన వారిలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్, జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, హైకోర్టు న్యాయవాది పెనుబల్లి రమేష్, ట్రెజరర్ తామ బాలరాజు, గేమ్స్ సెక్రటరీ తీర్నతి సంజయ్ ఉన్నారు.

# సంపాదకీయం

## హాట్‌హాట్‌గా సాగనున్న పార్లమెంట్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ సమావేవాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటిమి సన్నద్ధం అవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు-ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఎ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరిస్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.

# మా గోడు ఎవరికి చెప్పాలి..?

(ప్రజా సీమ)



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..?-ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేల కోట్లు ఖర్చు వృధా నేనా..?

-చెట్లను నాటడం ఎందుకు నరకడం ఎందుకు..?

చెట్లును నాటేటప్పుడు నీటిని పోస్తారో లేదో గాని నరకడానికి మాత్రం విద్యుత్ శాఖ అధికారులు ముందే నా..?

-సగం నరికిన చెట్లుతో ప్రయాణికుల ప్రాణాల పై చెలగాటం తప్పదా..?

-ఇష్టం వచ్చినట్లు నరకచ్చు అని ఆర్ అండ్ బి పర్మిషన్ వుందా..?

ప్రభుత్వాలు చెట్లను రోడ్డుకు ఇరు వైపులా నాటేందుకు వేల కోట్లు వెచ్చించి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తాయి. అందులో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి సత్యవేడు నుండి ఊతుకోట వరకు సుమారు 16 కిలో మీటర్ల మేర రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటి మహా మహావృక్షలుగా పెంచి ఉన్నారు. ప్రభుత్వలు వేరైనా సమాజాన్నికి కలిగే అనర్థాల పై దూరదృష్టిని అంచనా వేసి ప్రపంచ పర్యావరణ పై వచ్చే సమస్యలను అరికట్టడానికి చెట్లును నాటడం జరుగుతుంది. బ్రిటిష్ ప్రభుత్వం నాడు నాటిన చెట్లు కూడా ఈ రోడ్డు మార్గంలో కూలక తప్పదు. చెట్లు యొక్క ప్రయోజనాలు తెలిసి కూడా అవి పెద్దయ్యాక నరకడం చాలా దారుణం. మొలక నుండి పెంచి మహా వృక్షంగా అయ్యేవరకు ప్రభుత్వాలు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. కాని విద్యుత్ తీగలు లాగడంలో దారి మళ్లింపు ఆలోచనలను తీసుకోకుండా సులువుగా చెట్లును నరకడం సత్యవేడు విద్యుత్ శాఖ తన చేతివాటాన్ని ప్రదర్శిస్తుంది. రోడ్డుకి ఇరు వైపులా చెట్లను పెట్టడం నరకడం ఎందుకు అని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు మార్గంలో వెళ్లే అనేక మంది ఎండల్లో వానల్లో కొంత సేద తీర్చుకోవడం కొరకు చెట్లు క్రింద పక్షులా వాలిపోతుంటారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలిని పలు రకాల పండ్ల చెట్లు అందిస్తాయి, కనుక అనేక రకాల ప్రయోజనాలను సమాజానికి కలుగుతుంది. సుమారు 16 కిలోమీటర్ల మేర రోడ్డుకి ఇరువైపులా చెట్లు ఉన్నాయి. వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా నీటిని ఆహారంగా తీసుకొని ఏపుగా పెరిగి మనకు నీడనిస్తున్నాయి, చెప్పాలంటే చెట్టు పెడతారే తప్ప వాటికి నీరు పోసే నాధుడు కరువే అలాంటి పరిస్థితులలో వర్షాకాలం పడ్డ వర్షపు నీటిని కొంత తన వేరు కాండం ద్వారా ఆకర్షించుకుని కాచే ఎండలుకు తట్టుకొని పెరిగి పెరిగి అలా కాలక్రమిన మహా వృక్షంగా మరి సమాజంలోని ప్రజానీకానికి అనేక రకాల ఉపయోగాన్ని కలిగిస్తాయి. అలాంటి ప్రయోగకరమైన వృక్షాలు అధునాతన పరికరాలతో క్షణాలలో విద్యుత్ శాఖ నరికి క్రూల తోచేస్తుంటే ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు కలుగజేసుకొని విద్యుత్ శాఖ వారికి తగిన సూచనలు అందించాలని ప్రజలు యొక్క ఆవేదన కానీ ఇలాంటి చర్యలుకు పాల్పడిన వారిది తప్పైతే తప్పనిసరి క్షేత్ర స్థాయి అధికారులు వారి పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు...

# తిరుచానూరులో విద్యుత్ శాఖలో అవినీతి రాజ్యమేలుతోందా..?

రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్లు.. పేదల పై కఠిన చర్యలు.

బడాబాబులకు ప్రత్యేక సౌకర్యాలా..?

ట్రాన్స్‌ఫార్మర్లకు సేఫ్టీ ఫెన్సింగ్ లేక ప్రజల ప్రాణాలకు ముప్పు

అక్రమ నిర్మాణాలు, కంటైనర్ షాపులకు సైతం విద్యుత్ మీటర్ల మంజూరు అంటూ ఆరోపణలు

మీటర్ మార్పు, కొత్త కనెక్షన్ల పేరిట వేల రూపాయలు వసూలు చేస్తున్నారంటూ స్థానికుల ఆవేదన పేదల పై కఠిన వైఖరి..

ప్రభావశీలుల విషయంలో మౌనం పాటిస్తున్నారనే విమర్శలు

(ప్రజా సీమ)

తిరుపతి జిల్లా తిరుచానూరు ప్రాంతంలో విద్యుత్ శాఖ పని తీరు పై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొత్త విద్యుత్ కనెక్షన్లు, మీటర్ మార్పులు, పాత మీటర్ల స్థానంలో కొత్తవి అమర్చడం వంటి సేవలకు అధికారిక రుసుములకు మించి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నా రంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవ హారాల పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరు తున్నారు. ప్రధానంగా తిరుచానూరులోని అనేక ట్రాన్స్ ఫార్మర్లు ఎటువంటి రక్షణ కంచెలు లేకుండా బహిరంగంగా ఉండటంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. కొన్ని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించడం, మూత్ర విసర్జన వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కనీస భద్రతా చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన అనుమతులు లేని షెడ్లు, కంటైనర్ షాపులు, తాత్కాలిక వ్యాపార కేంద్రాలకు సైతం విద్యుత్ మీటర్లు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఈ వ్యవహారం లో కొందరు అధికారుల నిర్లక్ష్యం, అక్రమాలకు సహకారం ఉందని స్థానికులు అంటున్నారు. మరో వైపు చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజలు కరెంటు బిల్లు కొద్దిరోజులు ఆలస్యమైనా వెంటనే కనెక్షన్ తొలగిస్తామని బెదిరించడం, అదనపు భారాలు మోపడం జరుగుతుండగా..భారీ బకాయిలు ఉన్న ప్రభావశీలుల విషయంలో మాత్రం అధి కారులు మౌనం పాటిస్తున్నారనే విమర్శలు విని పిస్తు న్నాయి. చట్టం అందరికీ సమానంగా అమలు కావా లని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో




కథనాలు వచ్చిన ప్పటికీ సమస్యలు యథాతథం గానే కొనసాగు తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ట్రాన్స్‌ఫార్మర్లకు వెంటనే రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని అక్రమంగా మంజూరైన విద్యుత్ కనెక్షన్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రత కంటే అవినీతికి ప్రాధాన్యం ఇస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. తిరుచానూరులో విద్యుత్ శాఖ పని తీరు పై విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి విచారణ నిర్వహించి, అవినీతి ఆరోపణల నిజానిజాలు వెలికి తీసి తప్పు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రజలకు న్యాయం జరిగే అవకాశముందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు...

# ప్రజారోగ్యానికి భంగం కలగకుండా వ్యాపారాలు నిర్వహించేలా చూడాలి

**-మటన్, చేపల మార్కెట్ మార్పునకు ఏకగ్రీవ నిర్ణయం-జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్**

(ప్రజా సీమ)



ప్రజారోగ్యానికి భంగం కలగించే వ్యాపారాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న మటన్, చేపల మార్కెట్లను మరొక చోట మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం మినీ మీటింగ్ హాల్ నందు నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డిప్యూటీ కమిషనర్ ఎన్.అమరయ్య, అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవి కుమారి, హెల్త్ ఆఫీసర్ డా.యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, జిల్లా ఫుడ్ కంట్రోలర్ వేంకటేశ్వర రావు, ఏసీపీ పార్వతి ప్రియ, ఫిషరీస్ అధికారులు, తిరుపతి అర్బన్, రూరల్ తహశీల్దార్లు, తుడా విభాగాధిపతులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..తిరుపతి నగరంలోని లీలా మహల్ వద్ద నగర నడిబొడ్డులో వున్న చేపల మార్కెట్ వలన ట్రాఫిక్ కు, చుట్టు పక్కల నివాస ప్రాంతాల వారికి ఇబ్బందికారంగా ఉందని ప్రజల నుండి ఎక్కువగా పిర్యాధులు వస్తున్నాయని తెలిపారు. పెద్దపీర్ల చావిడిలోని మటన్ మార్కెట్ నిర్వహణ వలన పరిసర ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రజలకు అనేకరకాల వ్యాధులు, దుర్వాసన, న్యూసెన్స్ కలుగుతున్నదని ఆంత్రాక్స్ వంటి వ్యాధులు రావడానికి ఆస్కారమున్నదని పిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. కావున ప్రజలకు వారి ఆరోగ్యానికి ఇబ్బందికరంగా ఉన్న మటన్ మార్కెట్ ను పెద్దపీర్ల చావిడి నుండి వైకుంతపురం రోడ్డు పార్క్ వద్ద వున్న నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లోనికి లీలమహల్ వద్ద వున్న చేపల మార్కెట్ ను ఎంఆర్ పల్లె, న్యూ బాలాజీ కాలనీలోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోనికి వెంటనే మార్చవలసినదిగా నిర్ణయించారు. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు వెంటనే చేయవలసినదిగా సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తులకు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉండడంతో జూపార్క్ రోడ్డులో తొలగించిన వీధి వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలిపిరి వద్ద జూపార్కు రోడ్డులో తొలగించబడిన షాపులను ఇస్కాన్ రోడ్డు నుండి చెన్నారెడ్డీ కాలనీలోకి వెళ్లే అభయ చరణారవింద భక్తి వేదాంత స్వామి ప్రభుపదుల మార్గం రోడ్డులోను చింతలచేను వద్దగల కులశేఖర్ ఆల్వార్ వంద అడుగుల రోడ్డులలో వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత వ్యాపారస్తులు ప్రజారోగ్యానికి భంగం కలుగకుండా తీసుకున్న చర్యలకు సహకరించి వారి వ్యాపారాలు అధికారులు సూచించిన ప్రదేశాలలో పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని వ్యాపారస్థులకు తెలిపారు...

# టిడిపిలో సమర్ధవంతమైన యువనేత మంజునాథ్

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ)**

తెలుగుదేశం పార్టీలో మంజునాథ్ చురుకైన యువనేత అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో మంజునాథ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి యువనాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిష్టానం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన మంజునాథ్ చురుగ్గా పాల్గొంటూ విజయవంతం చేస్తున్నాడన్నారు.తనకు అన్నివిధాలుగా చేదోడువాదోడుగా ఉంటున్నాడని ప్రశంసించారు.తెలుగుదేశం పార్టీకి నిస్వార్ధమైన సేవలందిస్తూ నిఖార్సయిన పసుపు సైనికుడుగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న మంజునాథ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),బాలమాలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 20వ తేదీ నుండి దస్తావేజు రైటర్లు పెన్ డౌన్ కార్యక్రమం

**రాజంపేట ,(ప్రజా సీమ)**

రాజంపేట పట్టణం మన్నూరు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 20వ తేదీ అనగా సోమవారం నుండి పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం రాజంపేట దస్తావేజు రైటర్లందరూ రాజంపేట సబ్ రిజిస్టర్ శ్రీనివాసులు కు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జీవో ఎంఎస్ నెంబర్ 396 ద్వారా ఆర్ ఎస్ కె ని ప్రవేశపెట్టనుందని దీనివల్ల రైటర్లు అందరూ నష్టపోతారన్నారు. ఈ ఆర్ ఎస్ కే వల్ల దస్తావేజు లేఖర్ల మనుగడకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈ జీవో ద్వారా రైటర్ల యొక్క జీవన జీవన బృతిని కోల్పోయే ప్రమాదం ఉందని కావున ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తాము ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.



# ద్విచక్ర వాహనాలు తనిఖీ

## సిద్ధవటం ఎస్ఐ పి హారిక

**సిద్ధవటం ప్రజా సీమ**

ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని మండల ఎస్సై హారిక తెలిపారు సిద్ధవటం గ్రామ శివారులో శుక్రవారం వాహనాల తనిఖీల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు అతివేగం ప్రమాదకరమని ప్రమాదాలు అరికట్టేందుకు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు హెల్మెట్ వాహన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనదారులకు ఒక్కో వాహనానికి 185 చొప్పున ఫైన్ విధించామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# వి.సి.కే గూడూరు నియోజకవర్గ ఇంచార్జిగా భూపతి.పోలయ్య నియామకం

**ప్రజా సీమ**



వి.సి.కే పార్టీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జిగా భూపతి. పోలయ్యను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు పార్టీ నాయ కత్వం అధికారికంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా భూపతి. పోలయ్య మాట్లాడుతూ..పార్టీ తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. గూడూరు నియోజకవర్గం లో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తానన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పని చేస్తానని చెప్పారు. పార్టీ అధిష్ఠా నానికి కృతజ్ఞతలు తెలుపుతూ..కార్యకర్తల సహకారంతో గూడూరు నియోజకవర్గంలో వి.సి.కేను మరింత బలోపేతం చేస్తామని భూపతి.పోలయ్య పేర్కొన్నారు...

# ఉపాధితో పాటు- ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంసీ మద్దిలేటి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వీబీజీ రాంజీ పథకంపై జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంసీ మద్దిలేటి, ఎంపీడీవో జయశ్రీ ఆధ్వర్యంలో ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 100 రోజుల ఉపాధి మాత్రమే కల్పించేవారని, ప్రస్తుతం వీబీజీ రాంజీ పథకం మార్పు ద్వారా ఉపాధి దినాలను 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన చిన్న, సన్నకారు రైతులకు ఉద్యాన పంటలు, పండ్ల తోటల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి సాంకేతిక సహాయం, మొక్కల పెంపకం, ఉద్యానవనాల విస్తరణ వంటి అంశాల్లో పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.ఈ పథకం ద్వారా గ్రామీణ ఉపాధి కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, రైతుల జీవనోపాధి బలోపేతం వంటి లక్ష్యాలను సాధించవచ్చని పథకం అమలులో నిర్లక్ష్యం లేకుండా అవినీతికి తావు లేకుండా ప్రతి అర్హత రైతుకు



ప్రయోజనం చేకూరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏపీఓ శ్రీనివాసులు, జేఈ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, సునీల్, జయరాం తదితర ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ఛీకొట్టి 11 సీట్లు ఇచ్చినా వైసీపీ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు

## జనసేన నాయకులు మాదాసు నరసింహ

**చిట్వేల్,(ప్రజాసీమ)**

వైసిపి శవ రాజకీయాలకు కాదేదీ అనర్హం అనే విధంగా వ్యవహారాలు సాగిస్తుందనీ జనసేన నాయకులు మాదాసు నరసింహ ఆరోపించారు.ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల పేరుతో వైసిపి చిల్లర రాజకీయాలు చేస్తుందనీ, చంద్రబాబు , పవన్ కళ్యాణ్ చర్చించుకుని అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని నిర్ణయిస్తే కావాలని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.అధికార లాంచనాలతో అంత్యక్రియలు జరగడం వైసిపి నేతలకు ఇష్టం లేదనీ,అధికారలాంఛనాల ను అడ్డుకొని పద్మనాభం ఆత్మ క్షోభించే విధంగా వైసీపీ వ్యవహరించిందనీ,శవం కనబడితే గద్దలా వాలిపోవడం, శవ రాజకీయాలు చేయటం ఈ వైసీపీ పార్టీకి కి అలవాటుగా మారిందన్నారు.శవాల పునాదులపై పుట్టిన పార్టీ వైసిపి అని,ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల్లో అల్లర్లు సృష్టించేందుకు వైసిపి కుట్ర పన్నిందనీ,దానిలో భాగమే పోలీసులపై దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. ముద్రగడ పద్మనాభం కుటుంబం పై చంద్రబాబు కి పవన్ కళ్యాణ్ కి గౌరవం ఉంది వారిద్దరూ రాజకీయాలను రాజకీయాంగానే చూస్తారనీ,ఈ వైసీపీ పార్టీ కాపు సామాజిక వర్గాన్ని అన్ని విధాలా వాడుకొని వదిలేసి ఈరోజు మొసలి కన్నీరు కారుస్తుందని,మీరు ఇదేవిధంగా శవ రాజకీయాలు చేస్తే రాజకీయ సమాధి కావడం ఖాయం




అని,వైసీపీ పార్టీ విష కౌగిలి నుంచి వైసీపీ కాపు నేతలు బయటకు రావాలి అని,ప్రశాంతంగా ఉండే గోదావరి జిల్లాల్లో వైసీపీ పార్టీ ప్రజల్ని రెచ్చగొడుతూ హింసా రాజకీయాలను పాల్పడుతుందని మాదాసు నరసింహ అన్నారు.

# నిస్వార్ధ సేవకుడు,కార్మికుల పక్షపాతి గొంగడి కృష్ణమూర్తి





## - కురువంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రశంసలు

## - సేవా కార్యక్రమాలు నడుమ జన్మదిన వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి,ఐటియూసి డివిజన్ కన్వీనర్,ఉద్యమ నాయకుడు గొంగడి కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక ఈశ్వరమ్మ కాలనీలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పద్మావతమ్మ,కృష్ణ పూజితలతో కలిసి పాఠశాలకు బీరువాను వితరణగా అందజేశారు.పాఠశాలలో విద్యార్థుల నడుమ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,మాజి సర్పంచ్ పసుపులేటి చలపతి,బివైఎస్ అధ్యక్షుడు పునీత్ కుమార్లు పాల్గొని కేక్ కట్ చేసి,కృష్ణమూర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దుశ్శాలువా,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ కృష్ణమూర్తి ఉద్యమ నాయకుడిగా కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటం చేశాడన్నారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను సైతం అంటూ వారి సమస్య పరిష్కారానికి ముందు వరుసలో నిలబడి పోరాటం సాగిస్తాడన్నారు.నవజీవన్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించి పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడన్నారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం,ఉచిత వైద్య శిబిరం,రక్తదాన శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారని కొనియాడారు.అంతేకాకుండా సంక్రాంతి పండుగకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి,వారికి బహుమతులు ప్రదానం చేస్తూ సాంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ముఖ్యంగా కార్మికుల పక్షాన నిలబడుతూ పోరాటాలు సాగిస్తున్నాడని కితాబిచ్చారు.ఈయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షుడు మౌలాలి,హెల్పింగ్ మైండ్స్ అధ్యక్షుడు అబూబకర్ సిద్దిక్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు పంచాయతీకి అరుదైన గౌరవం

## రాష్ట్రంలో ఐఎస్ఓ గుర్తింపు

## అన్నమయ్య జిల్లాలో తొలి గ్రామ పంచాయతీగా గుర్తింపు

## ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో అరుదైన ఘనత

**పీలేరు ప్రజా సీమ**

ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ పాలన, పారదర్శక పరిపాలన, నాణ్యమైన పౌర సేవలను అందిస్తున్న గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ--9001:2015 ( ఐ ఎస్ ఓ 9001:2015) నాణ్యత నిర్వహణ వ్యవస్థ గుర్తింపును ప్రదానం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 23 గ్రామ పంచాయతీలలో పీలేరు గ్రామ పంచాయతీ చోటు దక్కించుకోవడం విశేషం. అంతేకాకుండా అన్నమయ్య జిల్లాలో ఐఎస్ఓ గుర్తింపు పొందిన తొలి గ్రామ పంచాయతీగా పీలేరు చరిత్ర సృష్టించింది.పీలేరు గ్రామ పంచాయతీ సాధించిన ఈ ఘనతపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతంలోనూ నాణ్యమైన పరిపాలన అందించవచ్చని పీలేరు పంచాయతీ మరోసారి నిరూపించింద ని అభిప్రాయపడుతున్నారు.పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధి, కార్యాలయ ఆధునీకరణ, ప్రజలకు వేగవంతమైన సేవలు, పంచాయతీ రికార్డుల పూర్తి డిజిటలైజేషన్, పారదర్శక పరిపాలన, సత్వర ధ్రువపత్రాల జారీ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పీలేరు పంచాయతీ రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొంటున్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులకు ఎమ్మెల్యే ఇచ్చిన స్పష్టమైన దిశానిర్దేశం, నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు సాధ్యమైందని ఎ ా ధ ని ఽ ం ల ం అభిప్రాయపడుతున్నారు.తాడేపల్లిలోని గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ‌ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.వి. కృష్ణతేజ చేతుల మీదుగా ఐఎస్ఓ--9001:2015 నాణ్యత నిర్వహణ వ్యవస్థ సర్టిఫికెట్‌ను పీలేరు పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జ్ఞానశేఖర్ స్వీకరించారు.ఐఎస్ఓ గుర్తింపు



లభించడం ద్వారా పీలేరు గ్రామ పంచాయతీ పరిపాలనకు రాష్ట్రంతో పాటు జాతీయ, స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు లభించినట్లయిందని ప్రజలు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రజాసేవలు అందించేందుకు ఈ గుర్తింపు ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పీలేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట అధికార ప్రతినిధి కోటపల్లి బాబు, తెలుగుదేశం మీడియా కోఆర్డినేటర్ పోలిశెట్టి సురేంద్ర, ఇస్మాయిల్, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పీలేరు గ్రామ పంచాయతీకి ఐఎస్ఓ గుర్తింపు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ ఘనతకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిని అభినందించారు.

ప్రజాసీమ

# మేధో సంపత్తి హక్కుల పరిరక్షణలో మిట్స్ ఐపీఎఫ్‌సీ ప్రత్యేక చొరవ





**- ఇప్పటికే 30 జీఐ దరఖాస్తులు దాఖలు**

**- ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి వెల్లడి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ,ఉద్యానవన,చేనేత,హస్తకళలు, సంప్రదా య ఆహార ఉత్పత్తుల ప్రత్యేకతను పరిరక్షించి,వాటికి జాతీయస్థాయిలో గుర్తింపు కల్పించేందుకు మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లోని మేధో సంపత్తి హక్కుల సహాయ కేంద్రం మిట్స్-ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్-ఐపీఎఫ్‌సీ) విశేష కృషి చేస్తోంది.మిట్స్-ఐపీఎఫ్‌సీ ఆధ్వర్యంలో మొత్తం 30 భౌగోళిక సూచిక (జియోగ్రాఫికల్ ఇండికేషన్-జీఐ) కార్యక్రమాలు చేపట్టగా,వాటిని జీఐ దరఖాస్తులు దాఖలయ్యాయి.రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ,సహకాం సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు ,హస్తకళాకారుల సంస్థలు,చేనేత కార్మికులు,సంప్రదాయ ఆహార తయారీదారుల సంఘాల సహకారంతో ఈ కార్యక్రమాలను చేపట్టారు.ఆయా ప్రాంతాల ప్రత్యేక వాతావరణం,నేల స్వభావం,సంప్రదాయ ఉత్పత్తి పద్ధతులు,స్థానిక పరిజ్ఞానం ,నైపుణ్యం,ఉత్పత్తుల నాణ్యత,చారిత్రక నేపథ్యం తదితర అంశాలను శాస్త్రీయంగా నమోదు చేసి జీఐ దరఖాస్తులను సిద్ధం చేశారు.

### 30 రకాల ప్రాంతీయ ఉత్పత్తులకు ప్రాధాన్యత

ిట్స్ ఐపీఎఫ్‌సీ సహకారం అందిస్తున్న 30 ఉత్పత్తుల్లో 11 ఉద్యానవన ఉత్పత్తులు,ఏడు వ్యవసాయ ఉత్పత్తులు,ఒక చేనేత ఉత్పత్తి,నాలుగు హస్తకళా ఉత్పత్తులు,ఏడు సంప్రదాయ ఆహార ఉత్పత్తులు ఉన్నాయి .ఉద్యానవన ఉత్పత్తుల విభాగంలో మదనపల్లె టమాటాలు మదనపల్లె అల్లనేరేడు పండ్లు, అనం తపురము దానిమ్మ,బత్తాయి,అరటి,బొప్పాయి,కర్బూజ ,ద్రాక్ష,వేరుశనగ,ఏలక్కి అరటి,నిమ్మ ఉత్పత్తులు ఉన్నాయి.వ్యవసాయ ఉత్పత్తుల విభాగంలో మదనపల్లె చింతపండు, అనంతపురము కందిపప్పు,కడప తమలపాకులు ,అనంతపురము జొన్నలు,సోనా మసూరి బియ్యం, కరివేపాకు,కొత్తిమీర ఉన్నాయి.చేనేత విభాగంలో మదనపల్లె పట్టు మరియు పట్టు చీరలు ఉండగా,హస్తకళల విభాగంలో మదనపల్లె టెర్రకోట మరియు కుమ్మరి ఉత్పత్తులు,లక్ష్మీగారిపల్లె రాజా-రాణి బొమ్మలు,కుప్పం చెక్క బొంగరాలు,ఎర్రంరెడ్డిపల్లె లోహ హస్తకళలు ఉన్నాయి.సంప్రదాయ ఆహార ఉత్పత్తుల విభాగంలో వరంగల్ రైల్ పలారం,వరంగల్ సకినాలు,వరంగల్ సర్వపిండి,గోదావరి తాటి బెల్లం,కాకినాడ గొట్టం ఖాజా,మాడుగుల హల్వా,అనకాపల్లి బెల్లం ఉన్నాయి.

### మదనపల్లె టమాటాతో ప్రారంభమైన జీఐ ప్రయాణం

మిట్స్-ఐపీఎఫ్‌సీ జీఐ కార్యక్రమం మదనపల్లె టమాటాలకు సంబంధించిన దరఖాస్తుతో ప్రారంభమైంది.ఎం-టమాటో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా 2025 ఫిబ్రవరి 24న ఈ దరఖాస్తును దాఖలు చేశారు.మదనపల్లె ప్రాంతంలో విస్తృతంగా సాగవుతున్న టమాటాల నాణ్యత,స్థానిక వాతావరణం,నేల స్వభావం,సాగు పద్ధతులు,మార్కెట్ ఖ్యాతి తదితర అంశాలను దరఖాస్తులో పొందుపరిచారు .అనంతరం శ్రీ చౌడేశ్వరి సిల్క్ శారీస్ సొసైటీ ద్వారా మదనపల్లె పట్టు,పట్టు చీరలకు సంబంధించిన జీఐ దరఖాస్తును 2025 డిసెంబర్ 15న దాఖలు చేశారు. మదనపల్లె ప్రాంతానికి చెందిన పట్టు ఉత్పత్తిదారులు,నేత కార్మికులు,కళాకారుల సంప్రదాయ నైపుణ్యాలకు గుర్తింపు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.మదనపల్లె చింతపండు,నేరేడు పండ్లకు సంబంధించిన దరఖాస్తులను 2026 జనవరి 8న దాఖలు చేశారు.అనంతపురము జిల్లాకు చెందిన పండ్లు,ధాన్యాలు,పప్పుధాన్యాలు,నూనెగింజలు,సుగంధ ద్రవ్యాలు తదితర 14 ఉత్పత్తులకు సంబంధించిన దరఖాస్తులను ఏఎఫ్ఎల్ఏబీటీ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా వివిధ దశల్లో దాఖలు చేశారు.కడప తమలపాకులకు సంబంధించిన జీఐ దరఖాస్తును శ్రీలక్ష్మీ బీటెల్ లీవ్స్ సొసైటీ ద్వారా దాఖలు చేశారు.తమలపాకుల ప్రత్యేక సాగు విధానం,నాణ్యత,రుచి,స్థానిక పర్యావరణంతో ఉన్న సంబంధాన్ని దరఖాస్తులో వివరించారు.

### సంప్రదాయ హస్తకళలకు రక్షణ

మదనపల్లె టెర్రకోట,కుమ్మరి ఉత్పత్తులకు సంబంధించిన జీఐ దరఖాస్తును మదర్ ఇండియా టెర్రకోట ఆర్టిజన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా దాఖలు చేశారు.స్థానిక కళాకారులు మట్టిని ఎంపిక చేయడం నుంచి వస్తువులను తయారు చేయడం ,ఎండబెట్టడం, కాల్చడం,తుది మెరుగులు దిద్దడం వరకు అనుసరిస్తున్న సంప్రదాయ పద్ధతులను ఇందులో నమోదు చేశారు.లక్ష్మీగారిపల్లె రాజా-రాణి చెక్క బొమ్మలు,కుప్పం చెక్క బొంగరాలు,ఎర్రంరెడ్డిపల్లె లోహ హస్తకళలకు కూడా జీఐ దరఖాస్తులు దాఖలు చేశారు.తద్వారా సంప్రదాయ కళాకారుల ఉత్పత్తులను నకిలీల నుంచి రక్షించడంతోపాటు వారి జీవనోపాధిని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### ఏడు సంప్రదాయ ఆహార ఉత్పత్తులకు జీఐ దరఖాస్తులు

తెలంగాణ ప్రాంతానికి చెందిన వరంగల్ రైల్ పలారం,సకినాలు,సర్వపిండి ఉత్పత్తులకు శ్రీ వాసవి ఫుడ్ ప్రొడక్ట్స్ సొసైటీ ప్రాతినిధ్యం వహిస్తోంది.ఈ ఉత్పత్తులు తెలంగాణ ఆహార సంస్కృతి,స్థానిక పదార్థాలు,తరతరాలుగా వస్తున్న తయారీ విధానాలు,కుటుంబ ఆధారిత సంప్రదాయ నైపుణ్యాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి.గోదావరి తాటి బెల్లం,కాకినాడ గొట్టం కాజా,మాడుగుల హల్వా,అనకాపల్లి బెల్లం ఉత్పత్తులకు ట్రెడిషనల్ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రమోటింగ్ సొసైటీ ప్రాతినిధ్యం వహిస్తోంది.ఈ ఏడు సంప్రదాయ ఆహార ఉత్పత్తులకు సంబంధించిన దరఖాస్తులను దాఖలు చేశారు.

### మిట్స్--ఐపీఎఫ్‌సీ సమగ్ర సహకారం

జీఐ గుర్తింపు పొందే అవకాశం ఉన్న ఉత్పత్తులను గుర్తించడం,రైతులు,కళాకారులు,తయారీదారులతో సమావేశాలు నిర్వహించడం, ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం,చారిత్రక ఆధారాలను సేకరించడం,క్షేత్రస్థాయి పరిశోధనలు నిర్వహించడం,భౌగోళిక ప్రాంతాల మ్యాపులను సిద్ధం చేయడం వంటి సేవలను మిట్స్-ఐపీఎఫ్‌సీ అందిస్తోంది .ఉత్పత్తుల ప్రత్యేకతలు,నాణ్యతా ప్రమాణాలు,తయారీ విధానాలు,చారిత్రక ఆధారాలు,ఉత్పత్తి ప్రాంతంతో ఉన్న సంబంధం,తనిఖీ వ్యవస్థలు,అంతర్గత నాణ్యత నియంత్రణ పద్ధతులతో కూడిన సమగ్ర నివేదికలను కేంద్రం సిద్ధం చేస్తోంది.నేల, వాతావరణం,నీటి వనరులు,స్థానిక ముడిపదార్థాలు వంటి సహజ అంశాలతోపాటు,తరతరాలుగా వస్తున్న మానవ నైపుణ్యాలు,సంప్రదాయ పరిజ్ఞానం,ప్రత్యేక తయారీ పద్ధతులను కూడా శాస్త్రీయంగా నమోదు చేస్తోంది.జీఐ గుర్తింపు లభించడం ద్వారా రైతులు,కళాకారులు, చేనేత కార్మికులు,సంప్రదాయ ఆహార తయారీదారులు తమ ప్రాంతీయ ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు,సమిష్టి బ్రాండింగ్,నాణ్యత నియంత్రణ,ఉత్పత్తుల మూలాన్ని గుర్తించే వ్యవస్థ,మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు పొందవచ్చని అధికారులు తెలిపారు.తద్వారా ఉత్పత్తులకు మెరుగైన ధరలు,దేశీయ,అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు,ఉపాధి అవకాశాలు,గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రాంతీయ వారసత్వాన్ని పరిరక్షించడంతోపాటు గ్రామీణ ఉత్పత్తిదారుల సాధికారతకు 30 జీఐ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ప్రతి ఉత్పత్తి వెనుక భౌగోళిక పరిస్థితులు,స్థానిక వనరులు,సంప్రదాయ పరిజ్ఞానం,మానవ నైపుణ్యం సమ్మిళితమై ఉంటాయన్నారు.రైతులు,కళాకారులు,నేత కార్మికులు,సంప్రదాయ ఆహార తయారీదారులకు వృత్తిపరమైన సహకారం అందించేందుకు మిట్స్ ఐపీఎఫ్‌సీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.


మిట్స్ ఐపీఎఫ్‌సీ సమన్వయకర్త డాక్టర్ ఆర్.తులసీరామ్ నాయుడు మాట్లాడుతూ జీఐ దరఖాస్తుల తయారీకి విస్తృత పరిశోధన,ఉత్పత్తిదారుల భాగస్వామ్యం, క్రమబద్ధమైన ఆధారాల సేకరణ అవసరమన్నారు.రైతు ఉత్పత్తిదారుల సంస్థలు,సహకార సంఘాలు, కళాకారులు,సంప్రదాయ ఆహార ఉత్పత్తిదారులతో కలిసి ఉత్పత్తుల ప్రత్యేకతలు,చారిత్రక ఆధారాలు,భౌగోళిక సంబంధం,నాణ్యతా నియంత్రణ వ్యవస్థలను నమోదు చేసినట్లు తెలిపారు.దరఖాస్తుల పరిశీలన నుంచి రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు ఆయా సంస్థలకు మిట్స్-ఐపీఎఫ్‌సీ సహకారం కొనసాగుతుందని చెప్పారు.భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్,తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యవసాయ,ఉద్యానవన,చేనేత,హస్తకళలు,గ్రామీణ పరిశ్రమలు,సంప్రదాయ ఆహారాలు,స్థానిక పరిజ్ఞానానికి సంబంధించిన మరిన్ని ఉత్పత్తులను గుర్తించి జీఐ దరఖాస్తులు సిద్ధం చేయాలని మిట్స్-ఐపీఎఫ్‌సీ నిర్ణయించింది.జీఐ దరఖాస్తు దాఖలు చేయడం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మొదటి దశ మాత్రమేనని,జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీ నిర్వహించే పరిశీలన,ఆమోదం,ప్రచురణ తదితర చట్టబద్ధ ప్రక్రియలు పూర్తయిన అనంతరం జీఐ గుర్తింపు లభిస్తుందని యూనివర్సిటీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మిట్స్ ఐపీఎఫ్‌సీ విశేష కృషిని యూనివర్సిటీ ఫౌండర్ మరియు ఛాన్సులేర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సులర్ ఎన్.ద్వారకనాథ్ ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లలు అభినందనలు తెలియజేశారు.

# బొప్పాయి రైతులకు టన్నుకు రూ.25,000 మద్దతు ధర అందించాలి:

**నియోజకవర్గ వైఎస్ఆర్టిసి నాయకులు సిగమాల సతీష్ రెడ్డి.**

**రైల్వే కోడూరు (ప్రజా సీమ):**

బొప్పాయి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం టన్నుకు రూ.25,000 మద్దతు ధర ప్రకటించాలని తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ వైఎస్ఆర్టీయూసీ నాయకులు సిగమాల సతీష్ రెడ్డి (రామచంద్రా రెడ్డి ) ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మామిడికాయ రైతులకు కిలోకు అదనంగా రూ.3 ప్రోత్సాహకం అందజేస్తామని ప్రకటించినప్పటికీ, ఆ పథకం ద్వారా ఎంతమంది రైతులు లబ్ధి పొందారనే విషయంపై స్పష్టమైన వివరాలు లేవన్నారు. ప్రస్తుతం బొప్పాయి రైతులు అనేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంట సాగు కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ పురుగుమందులు, నాసిరకం వ్యవసాయ ఇన్‌పుట్ల కారణంగా దిగుబడి తగ్గిపోవడంతో పాటు, మార్కెట్లో గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని అన్నారు .రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అందుకే బొప్పాయి రైతులకు టన్నుకు రూ.25,000 మద్దతు ధర ప్రకటించి, రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తెసుకోవాలని ప్రభుత్వాన్ని అయన ఈ సందర్భంగా కోరారు.



# ఆర్టీసీ యాజమాన్యమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

**- మహిళా ఉద్యోగులకు మెటర్నిటి లీవులు ఇవ్వాలి**

**- ఆర్టీసీ 1,2 డిపో మేనేజర్లకు ఏఐటీయూసీ నాయకుల వినతి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్రంలో ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఆర్టీసీ యాజమాన్యం ద్వారానే ప్రతినెల వేతనాలు చెల్లించాలని,మహిళా ఉద్యోగులకు మెటర్నటి లీవులు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరీ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.ఆర్టీసీ ఔట్సోర్సింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం మదనపల్లి 1,2 డిపో మేనేజర్లకు ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,000 మంది కార్మికులు ఆర్టీసీ వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారని,వారికి చెల్లించే వేతనాలు ఆర్టీసీ ద్వారానే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీలో థర్డ్ పార్టీ,కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేయాలని కోరారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఆర్టీసీ ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు కల్పించాలని,ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఆర్టీసీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి,డ్యూటీలకు వచ్చేవారికి ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యం కల్పించాలని కోరారు.వారాంతపు సెలవులతోపాటు జాతీయ సెలవులు,రాష్ట్ర సెలవులు సౌకర్యం కల్పించాలని కోరారు.విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వారికి మెనేజ్ మెంట్ ద్వారా ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ బస్సులను ప్రైవేటు ఆపరేటర్లతో కాకుండా ఆర్టీసీ యాజమాన్యం ద్వారానే నడపాలన్నారు.సమస్యలు పరిష్కారం కోరుతూ జూలై 27న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంలో ఆర్టీసీ ఔట్సోర్సింగ్ వర్కర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమణప్ప,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# గ్యారంపల్లి హైస్కూల్ ఘటనపై ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**గ్యారంపల్లి హైస్కూల్ ఘటనపై ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన ఎమ్మార్పీఎస్ నాయకులుదళిత విద్యార్థికి న్యాయం చేయాలని విజ్ఞప్తి**

**- హెడ్‌మాస్టర్, విద్యా కమిటీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**పీలేరు ప్రజా సీమ:**

కె.వి.పల్లి మండలం గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌ను కలిశారు. కడప జిల్లా పర్యటనలో ఉన్న ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకత్వం ద్వారా కలిసి గ్యారంపల్లి హైస్కూల్‌కు సంబంధించిన అంశాలపై వినతిపత్రం అందజేశారు.వివరాల ఇలా ఉన్నాయి, గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పదో తరగతి విద్యార్థులకు టీసీలు (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు) జారీ చేసే సమయంలో డొనేషన్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు వెలికి తీయాలని కోరారు.అలాగే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సదాశివ నాయుడు, వైస్ చైర్మన్ సుభహాన్‌లు దళిత మైనర్ విద్యార్థి నాగార్జునపై అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా విద్యార్థిని అవమానించారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం



కింద కేసు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమగ్ర విచారణ జరిపించి విద్యార్థికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండికోట వెంకటేష్, కో-ఇన్‌చార్జ్ ముల్లంగి రెడ్డప్ప, కలకడ మండల అధ్యక్షుడు వంగిమల్ల హరినాథ్, బాధిత విద్యార్థి నాగార్జున, విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రశేఖరపురం వద్ద టిప్పర్ బీభత్సం.. స్కూటర్ ధ్వంసం

**పజా సీమ:**



నెల్లూరు జిల్లా కోట మండలం చంద్రశేఖరపురం గ్రామ రహదారి పై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న ఓ టిప్పర్ ఎదురుగా వెళ్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటర్ పై ప్రయాణిస్తున్న వారు గాయ పడినట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదంతో కొంత సేపు రహదారి పై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గల కారణాల పై దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి టిప్పర్ అధిక వేగమే కారణమా లేదా నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగిందా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది...

# సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న బోలా శంకర్ ఫౌండేషన్.

## సమరత సేవా ఫౌండేషన్ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు.

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు శ్రీ ఆర్య వైశ్య కల్యాణ మండపం నందు గత 2 రోజులు నుండి సమరసత సేవా పౌడేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నారు సమావేశంలో పాల్గొన్న సుమారు 150 మంది సభ్యులకు శ్రీ బోలశంకర్ సేవా సమితి అధ్యక్షుడి మందల నాగేంద్ర మరియు మహేష్ ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ సబ్యులకు బోళా శంకర్ సేవాసమితి తరపున అల్పాహారం అందించారు కార్యక్రమంలో భోళాశంకర్ సేవా సమితి సభ్యులు సి. హెచ్.రమేష్, రతయ్య బుడిగి.శివయ్య టి.అంజనేయులు పి.రాజేశ్వరమ్మ బి.నాగరాజ కొప్పుల శంకరయ్య మహాంఖలి.సుబ్రహ్మణ్యం పి.సుబ్బరాయుడు ఎం.ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగలా ముసలికుంట నాగయ్య జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన రజక,మైనార్టీ నాయకులు

## - రైతులు,కార్మికులకు పెద్దఎత్తున అన్నదానం

మదనపల్లె (ప్రజా సీమ) :

రజక సంఘాల సమాక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,టిడిపి మదనపల్లె నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు,ఎంఆర్ఎం టమోటో మండి యజమాని,ముసలికుంట నాగయ్య పుట్టిన రోజును పురస్కరించుకొని రజక సంఘాలు ప్రతినిధులు,మైనార్టీ నాయకులు,రైతులు,కమిషన్ ఎజెంట్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పుష్పగుచ్చం అందించి శాలువాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.తన పుట్టిన రోజు సందర్బంగా మార్కెట్ యార్డ్ వద్ద రైతులు,రైతు కూలీలు,పేదల అకలి తీర్చడం కోసం అన్నదానకార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్బంగా రజక సంఘాలు నాయకులు ముదిమడుగు రామ్మూర్తి,కలిచర్ల రామ్మూర్తి,మైనార్టీ నాయకులు మస్తాన్ తదితరులు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు,ప్రజా నాయకుడు ముసలికుంట నాగయ్య పుట్టినరోజును నిరాడంబరంగా జరుపుకొని,పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా దేవదేవుడు ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకొని ప్రజా సేవకు పునరంకితమయ్యేలా ఆత్మస్థైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.అనంతరం ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో కూడా ఇదే విధమైన అభిమానాన్ని అందించి తన భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మమ్మ,నాగరాజు,మునిరత్నం,రైతులు పాల్గొన్నారు.





# నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేయండి

## - కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సూచనలు

## - ఎస్పీతో వాయల్పాడు,గుర్రంకొండ స్టేషన్ల సందర్శన

మదనపల్లె (ప్రజా సీమ) :

కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మదనపల్లిలోని జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించారు.అనంతరం ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి శుక్రవారం వాయల్పాడు,గుర్రంకొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు.బాధితులతో మర్యాదగా ప్రవర్తించి సత్వర న్యాయం అందించాలని సిబ్బందికి సూచించారు.సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల నిర్మూలన,మహిళా భద్రత, సీసీ కెమెరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు,ట్రాఫిక్ చలాన్లను వేగంగా పరిష్కరించాలని,పోలీసు స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.డీఎస్పీ కృష్ణమోహన్,సీఐ రాఘవరెడ్డి,ఎస్ఐలు తిప్పేస్వామి,రవీంద్రబాబు,సిబ్బంది పాల్గొన్నారు





# సమస్యల పరిష్కారానికి తోడుంటా,,,









## రెవెన్యూ భూ సమస్యల పరిష్కార కార్యక్రమంతో ప్రజలకు మేలు.

## ప్రజల వద్దకే అధికారులు - మంచి ప్రభుత్వంలో అంతా మంచే

## రాజంపేట నియోజకవర్గ రెవెన్యూ సమస్యలకి శాశ్వత పరిష్కారం.

## కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది.

## అవినీతి అక్రమాలపై ఊరుకునే ప్రసక్తే లేదు

## ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన అధికారులకు ధన్యవాదములు.

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట,ప్రజా సీమ:

ప్రజల వద్దకే ప్రభుత్వం అంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, సమస్యల పరిష్కారానికి,ప్రజాసేవకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు రాజంపేట పట్టణం తోట కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించిన రెవెన్యూ భూ సమస్యల పరిష్కార ప్రత్యేక వేదిక కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ నిదీయా మీనా ,రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన లతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అధికారుల చొరవతో సమస్యలు పరిష్కారం అవుతాయని,నియోజకవర్గ ప్రజల రెవెన్యూ సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు చమర్తి ధన్యవాదాలు తెలియజేశారు. రాజంపేట ప్రాంతంలో అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయడం తనకు ఆనందం కలిగిస్తుందని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు .అంతకుముందు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు భోజన వసతిని కూడా ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో జనసేన పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు గారు, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు , అన్ని శాఖల అధికారులు, వీఆర్వోలు , ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు కి కావలసింది అభివృద్ధి,

## మీ ఘర్షణతో ప్రొద్దుటూరు చరిత్రను భ్రష్టు పట్టించవద్దు,,,

ప్రొద్దుటూరు,(ప్రజా సీమ)

ప్రొద్దుటూరులో అభివృద్ధిని పక్కనపెట్టి రాజకీయ విమర్శలు, పరస్పర ఆరోపణలతోనే నాయకులు కాలం గడుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష విమర్శించారు. శుక్రవారం వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 40 ఏళ్లుగా పట్టణ అభివృద్ధి జరగలేదని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడమే రాజకీయ పార్టీల పనిగా మారిందన్నారు. రహస్య ఒప్పందాలతో రాజకీయాలు చేస్తూ ఘర్షణలకు దిగుతున్న నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు అవినీతి ఆరోపణలు చేసుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదన్నారు. 5 శాతం ఎక్సెస్ పేరుతో అవినీతికి పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఆయన, మార్కెట్ నిర్మాణంలో టెండర్లు, రివర్స్ టెండర్ల పేరుతో జరిగిన వ్యవహారాలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. బస్ స్టేషన్ ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చినా ప్రొద్దుటూరుకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాలువలు, రోడ్లు వేయడమే అభివృద్ధి కాదని, ఏ ప్రభుత్వం వచ్చినా అలాంటి పనులు చేయడం సహజమేనని అన్నారు. ప్రజల జీవితాలను మార్చేలా ప్రభుత్వం చేసిన ప్రత్యేక అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడం తప్ప ప్రజలకు అందించిన సేవలు ఏమిటో చెప్పాలని నిలదీశారు.జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్రొద్దుటూరులో రాజకీయ ఘర్షణలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వాల హయాంలో జరిగిన దాడులు, హత్యలు, అరెస్టులపై సంబంధిత నాయకులు సమాధానం చెప్పాలన్నారు. డీఏడబ్ల్యూ కళాశాల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో తనపై జరిగిన దాడి, ఎస్ఎస్ మాల్ వ్యవహారం, కొత్తపల్లి పంచాయతీ స్థల వివాదం, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌కు వచ్చిన బెదిరింపులు వంటి ఘటనలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ఎవరిదైనా ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా, ప్రవీణ్ రెడ్డి ఇంటిపై దాడి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, శేఖర్ యాదవ్‌పై దాడి కూడా అప్పటి ప్రభుత్వంలోనే జరిగిందని ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. నందం సుబ్బయ్య హత్య కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రతిపక్షంగా ఉన్న టీడీపీ, ఈ ఘటనపై ప్రత్యేక సీఐడీ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిందని, ఆ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరిచిపోయారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటుతున్నప్పటికీ నందం సుబ్బయ్య హత్య కేసులో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యేక విచారణ ముందుకు సాగకపోవడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నందం సుబ్బయ్య బీసీ వర్గానికి చెందిన వ్యక్తి కావడమే దీనికి కారణమా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయని ఇర్ఫాన్ భాష విమర్శించారు. మార్కెట్‌లో నిర్మించిన షెడ్లు అక్రమమా, సక్రమమా అనే విషయంపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన ఇర్ఫాన్ భాష, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. టీడీపీ గాలిలోనే వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని, అదే స్థానంలో తనకు బదులుగా ప్రవీణ్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టినా మరో 10 వేల ఓట్ల అధిక మెజారిటీతో విజయం సాధించేవారని వ్యాఖ్యానించారు. గతంలో వరదరాజుల రెడ్డి రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించిన ఆయన, ఇప్పుడు ప్రొద్దుటూరు ప్రజలందరు నన్ను నమ్ముతున్నారని గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే తనకు వ్యతిరేకంగా దాదాపు 90 వేల మంది ఓటు వేసిన విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. నేటి నుంచి కూటమి ప్రభుత్వం చేసే ప్రతి అక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రశ్నిస్తానని ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు.



# విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

## - శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ)




పట్టణంలోని ప్రశాంత్ నగర్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల టెక్నో కరికులమ్ ఆధ్వర్యంలో చెట్ల పెంపకం - వాటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం (మిషన్ హరితోదయ) కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం డాక్టర్ సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి (గీన్ ఇండియా మిషన్)లో భాగంగా మొక్కను నాటి పర్యావరణాన్ని పెంపొందింపజేయాలని సూచించారు.మొక్కలు నాటడడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆర్ఐ శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు.ప్రాణకోటికి జీవనాధారమైన మొక్కలు పెంపకం అత్యంత అవసరమన్నారు.అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లుగా పెంచితే అవి మన ఆరోగ్యాన్ని కాపాడుతూ మనకే కాకుండా మన భావితరాలకు ఆధారంగా ఉంటాయన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు ముందుగా పచ్చదనం - ప్రాణాధారం,ఊపిరి కోసం - ఒక మొక్క అన్న నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ రఘు,జాన్ అనిల్,లీడ్ బ్యాచ్ ఇన్చార్జి రహిమా,అసిస్టెంట్ డీన్ ముంజునాథ,సిసిఈ ఇన్చార్జి వినిత,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# అన్నదాతలు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి





### - గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరణే లక్ష్యం- ఆర్.వై.ఎస్.ఎస్ సీనియర్ అడ్వైజర్ మురళి స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి రాబోయే 10 ఏళ్లలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడమే రైతు సాధికార సంస్థ (ఆర్.వై.ఎస్.ఎస్) లక్ష్యమని సంస్థ సీనియర్ అడ్వైజర్ మురళీ తెలిపారు. మదనపల్లి మండలం,అంకిశెట్టిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ సెంటర్ సందర్శన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సందర్శనలో భాగంగా అంకిశెట్టిపల్లి విఓ-1 పరిధిలో మెంటార్ వై.లక్ష్మీ ఏర్పాటు చేసిన 'ఏ' గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ నమూనాను పరిశీలించి అభినందించారు.గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అమలు చేయడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయం రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా భూసారాన్ని పరిరక్షించడంలో ,పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అనంతరం అంకిశెట్టిపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం మరియు రసాయన వ్యవసాయం మధ్య ఉన్న తేడాలను వివరించారు.రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి ఆధారిత సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తితో పాటు వ్యవసాయ ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు.రైతులతో వారి పంటల పరిస్థితులు,సాగు విధానాలు,ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.తదనంతరం జిల్లా ప్రాజెక్టు నిర్వహణ విభాగం కార్యాలయంలో మెంటార్లు,రైతు శాస్త్రవేత్తలు,యువ రైతు సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా మురళి ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అనుసరిస్తున్న విధానాలు, కమ్యూనిటీ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పర్యవేక్షణ ,రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత్వం,గ్రామ స్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలు,రైతుల భాగస్వామ్యాన్ని పెంచే చర్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించి విస్తృతంగా చర్చించారు.ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి విస్తరించాలనే లక్ష్యసాధనలో క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.రైతులకు నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తూ,ఎక్కువ మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలో భాగస్వాములను చేసే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్,వ్యవసాయ శాఖ అధికారులు,పులివెందుల అకాడమీ ప్రతినిధులు,రైతు సాధికార సంస్థ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ క్షేత్రస్థాయి సిబ్బంది,రైతులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలి

### పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి..

### కడప పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ దిశా నిర్దేశం

**కడప జులై 17 (ప్రజా సీమ) :**

స్మార్ట్ పోలీసింగ్ ఇండికేటర్స్ అయిన సి ఈ ఐ ఆర్, ఈ-సాక్ష్య, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ-సమ్మన్స్, ఈ- ప్రాసిక్యూషన్స్ తదితర మాడ్యూల్స్ పై పట్టు పెంచుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ కడప సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పీ స్మార్ట్ పోలీసింగ్ మాడ్యూళ్ళపై సమీక్ష నిర్వహించారు. ఈ- ఆఫీస్ ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్.పి ఆదేశించారు . రౌడీ షీటర్లు నేర ప్రవృత్తి మానుకోకపోతే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ట్రబుల్ మాంగర్లు, గతంలో నేరాలకు పాల్పడిన వారి కదలికలపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై నేరాలపై జిల్లా ఎస్.పీ సమీక్ష నిర్వహించారు.పి జి ఆర్ ఎస్ లో భాగంగా స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.స్కూళ్ళు, కాలేజీలలో 'మహిళా భద్రత'పై, సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు.దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు.షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో ఎ.పీ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై, హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.సమావేశంలో కడప ఇంచార్జి డి.ఎస్.పి శ్రీ ఇ. బాలస్వామి రెడ్డి, సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.






# కార్పొరేట్ నైపుణ్యాలపై మిట్స్ యూనివర్శిటీలో అతిథి ఉపన్యాసం






### - ఉత్సాహంగా పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు

**మదనపల్లె (ప్రజా సీమ)**

: మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ అల్యూమిని వెల్ఫేర్ అసోసియేషన్ సెల్ వారి ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం కళాశాల క్యాంపస్ నుంచి కార్పొరేట్ అనే అంశంపై శుక్రవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మనోజ్ కుమార్ సోడా,డైరెక్టర్ - పార్టనర్ షిప్స్,హెచ్ ఆర్ ఎఫ్ వై కంపెనీ బెంగళూరు హాజరయ్యారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య పూర్తిచేసిన తర్వాత పరిశ్రమల్లో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవడానికి అవసరమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు,సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెంపొందించు కోవాలన్నారు .పరిశ్రమల్లో ఎదురయ్యే సవాళ్లు,వాటిని అధిగమించే మార్గాలు,కార్పొరేట్ ప్రపంచంలో విజయాన్ని సాధించడానికి అనుసరించాల్సిన పద్ధతుల గురించి తన అనుభవాలను పంచుకున్నారు.నేటి ప్రపంచం వేగంగా కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికత వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అత్యంత ముఖ్యమైన నైపుణ్యాలలో ఏఐతో సమర్థవంతంగా సంభాషించడం మరియు ప్రాంప్ట్ ఇంజినీరింగ్ ఒకటని అన్నారు.ప్రాంప్ట్ అనగా ఏ.ఐకి మనం ఇచ్చే ప్రశ్న మనం ఎంత స్పష్టంగా లక్ష్యాన్ని వివరించేలా ప్రాంప్ట్ ఇస్తామో,ఏఐ కూడా అంత నాణ్యమైన,ఉపయోగకరమైన మరియు ఖచ్చితమైన సమాధానాన్ని అందిస్తుందన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాంప్ట్ ఇంజినీరింగ్ ఒక కొత్త కెరీర్ నైపుణ్యంగా గుర్తింపు పొందడం ద్వారా అనేక సంస్థలు నైపుణ్యం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు.భవిష్యత్తులో మంచి ఉద్యోగాన్ని పొందాలన్నా,ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నా ,కృత్రిమ మేధస్సుతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతులు డాక్టర్ సంజయ్ కుమార్ గౌరె,డాక్టర్ ఎన్ విజయ కుమార్,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగాశ్వేత,కోఆర్డినేటర్ చరణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల స్థానికులకు భరోసాగా జేబీ శ్రీనివాసులు

**మదనపల్లె (ప్రజా సీమ) .**

తిరుమల స్థానిక బాలాజీ నగర్ నందు తిరుపతి టిడిపి ఇన్చార్జ్ జేబీ శ్రీనివాస్ తిరుమల స్థానికుల సమస్యలకు బాసటగా భరోసా ఇచ్చారు.తిరుమల ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేయడంలో మన స్థానికుల పాత్ర ఎంతో కీలకంతిరుమల బాలాజీ నగర్‌లో జరిగిన స్థానికుల సమావేశంలో తిరుపతి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి జేబీ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీవారి సేవలో ఉంటూ జీవనోపాధి పొందుతున్న స్థానికులు, తిరుమల కీర్తిని మరింతగా పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలాజీ నగర్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్న శ్రీనివాస్, వారికి భరోసా కల్పించారు. "మీ సమస్యలు ఏవైనా సరే, మీ అండగా నేనుంటాను. మీ వద్దకే వచ్చి సమస్యలను పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, శివ షణ్ముగం, విశ్వనాథం, ఇడ్లి సంఘం సభ్యులు ముని, గజా మరియు స్థానికులు పాల్గొన్నారు.



# వరదయ్యపాలెంలో విజయవంతమైన ప్రజాదర్బార్

# సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

**మదనపల్లె (ప్రజా సీమ)**

తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండల కేంద్రంలోనిసమస్యలను వినిపించారు. ఇంటి పట్టాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రెవెన వినతులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ..ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో అధికారులు జాప్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు అధికారులను ఆశ్రయించిన వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రతి అంశాన్ని తన దృష్టికి తీసుకురావాల్సిన అవసరం లేకుండా శాఖల వారీగా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి పేద కుటుం పై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడేందుకు అధికారుల పనితీరు కీలకమని పేర్కొంటూ..వారికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ సందర్భంగా అందిన అత్యవసర వినతుల పై ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే సంబంధిత అధికారులు కొన్ని సమస్యల పరిష్కార ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు,



ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పై ఆయన చూపుతున్న చొరవ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతోందని అభిప్రాయపడ్డారు...

ప్రజాసీమ

# ముగ్గురు హోంగార్డులకు వైద్య ఖర్చుల నిమిత్తం మెడికల్ బిల్లుల చెక్కుల అందజేత

- తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., చేతుల మీదుగా చెక్కుల అందజేత.

- హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ.

(ప్రజా సీమ).

తిరుపతి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎ+-99 టి. మురళీమోహన్, ఎ+-174 కె. సురేష్ కుమార్, ఎ+-265 హుస్సేన్‌వల్లి అనారోగ్యానికి సంబంధించిన వైద్య చికిత్స కోసం సమర్పించిన మెడికల్ బిల్లులు మంజూరు చేసి, ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మంజూరైన మొత్తాన్ని చెక్కుల రూపంలో తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఈరోజు తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హోంగార్డుల సేవలను అభినందిస్తూ, విధి నిర్వహణలో ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనారోగ్య సమయంలో పోలీసు శాఖ తమ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు శ్రీ శ్రీనివాసులు (పరిపాలన) రవి మనోహర్ ఆచారి (శాంతిభద్రతలు) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఇూా) సురేష్, తిరుపతి హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఆర్.ఐ. పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా పోలీసుల పల్లెనిద్ర కార్యక్రమాలు





- గ్రామస్తులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించిన పోలీసులు.

- మహిళల భద్రత, సైబర్ మోసాలు, గంజాయి, రోడ్డు భద్రతపై అవగాహన.

- స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు.

- ప్రజలు--పోలీసుల మధ్య సత్సంబంధాల బలోపేతమే లక్ష్యం.

(ప్రజా సీమ).

తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో పోలీసు అధికారులు పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారి సమ స్యలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై స్థానిక పరిస్థితులు, గ్రామ భద్రత, ప్రజా సమస్యలపై చర్చించి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా మహిళల భద్రత, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాలు, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నియమాలు, మహిళలపై నేరాల నివారణ, బాల్య వివాహాల నిరోధం, డయల్-112 అత్యవసర సేవల వినియోగం తదితర అంశాలపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, నేర కార్యకలాపాలు లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ సందేశం ఇస్తూ, పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను తెలుసుకోవడం, నేరాల నివారణపై అవగాహన కల్పించడం మరియు గ్రామాల్లో సురక్షిత వాతావరణాన్ని నెలకొల్పడం తిరుపతి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం. ప్రజలు పోలీసులకు సహకరించి భద్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, అన్నారు.

# పూలతోట స్కూల్లో తహశీల్దార్ రాజేంద్ర మెరుపు తనిఖీ

స్వయంగా మధ్యాహ్నం భోజనం రుచి చూసి నాణ్యత పరిశీలన!

మెనూ పక్కాగా అమలు చేయాలని సిబ్బందికి ఆదేశం.

విద్యార్థులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్న తహశీల్దార్ రాజేంద్ర

(ప్రజా సీమ) - దొరవారిసత్రం



తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల తహశీల్దార్ రాజేంద్ర పూలతోట గ్రామ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. వంటగది పరిసరాల పరిశుభ్రతను ఆహార నాణ్యతను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన తహశీల్దార్. ప్రభుత్వ నిబంధనల ప్రకారం



రోజు వారీ మెనూను పక్కాగా అమలు చేయాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో భాగంగా వండిన మధ్యాహ్న భోజనాన్ని తహశీల్దార్ స్వయంగా రుచి చూసి నాణ్యతను పరీక్షించడంతో పాటు, భోజనం ఎలా ఉందో అక్కడ ఉన్న చిన్నారి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని పాఠశాలలో తాగు నీరు, కనీస మౌలిక వసతులు ఎల్లప్పుడూ మెరుగ్గా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు...

# పులివర్తి నాని నీచ మాటలు.. పోలీసులకు తప్పనిపించలేదా..?





ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు నమోదు చేయడం ఏమిటి ?

నోటీసులు, బైండవర్లతో భయపెట్టాలని చూస్తారా..?

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలతో పుట్టిన పార్టీ

ప్రతి మండలంలో న్యాయ సేవా మండలి ఏర్పాటు

మీడియా సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

(ప్రజా సీమ)

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేమని పోలీసులు లిఖితపూర్వకంగా తెలియజేయడం పోలీసు వ్యవస్థ పనితీరుపై అనేక సందేహాలకు తావిస్తోందని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విమర్శించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు నమోదు చేస్తూ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై న్యాయపరంగా పోరాడేందుకు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇద్దరు న్యాయవాదులతో న్యాయ సేవా మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మాజీ న్యాయ మూర్తి, ఒక మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, వృద్ధ దంపతులపై ఎమ్మెల్యే పులివర్తి నాని చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని కోరినా, అవి ఎఫ్ఐఆర్‌కు అర్హం కావని పోలీసులు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వడం విచారకరమన్నారు. "పులివర్తి నాని చేసిన వ్యాఖ్యలు పోలీసులకు అభ్యంతరకరంగా అనిపించ లేదా? అవేమైనా ప్రవచనాల్లా వినిపిస్తున్నాయా..? అందుకే కేసు నమోదు చేయలేమని రాసిచ్చారా?" అని ప్రశ్నించారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారిపైనే కేసులు నమోదు చేయడం, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు బైండోవర్ నోటీసులు జారీ చేయడం ద్వారా భయపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై ప్రైవేట్ కేసులు, సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు పరువు నష్టం దావాలు కూడా దాఖలు చేస్తామని హెచ్చరించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల చట్టవిరుద్ధ చర్యలపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, లోకాయుక్త, జాతీయ మానవ హక్కుల సంఘం, గవర్నర్, రాష్ట్రపతి వరకు ఫిర్యాదులు పంపిస్తామని తెలిపారు. ప్రస్తుతం నమోదు చేస్తున్న కేసులు కోర్టుల్లో నిలబడవని, ప్రతి అంశంపైనా చట్టబద్ధంగానే పోరాడతామని స్పష్టం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఇద్దరు న్యాయవాదులను నియమిస్తూ "చంద్రగిరి నియోజకవర్గ న్యాయ సలహా మండలి"ని ఏర్పాటు చేస్తున్నట్లు మోహిత్‌రెడ్డి తెలిపారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై ఇకపై న్యాయపరమైన చర్యలు మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే పులివర్తి నానిపై కేసు నమోదు చేసే వరకు ఉద్యమం కొనసాగు తుందన్నారు. తప్పుడు కేసులతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని మోహిత్‌రెడ్డి అన్నారు. అవసరమైతే పోలీస్ స్టేషన్ల ఎదుట ఆందోళనలు చేపడతామని, చట్టాన్ని దుర్వినియోగం చేసిన ప్రతి అధికారి న్యాయస్థానం ముందు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వ, మఠం, డీకేటీ, కాలువ, చెరువు భూముల తర్వాత ఇప్పుడు ప్రైవేటు భూములపైనా అక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పులివర్తి నానిపై ఆరోపించారు. ప్రజలు తమ భూముల రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని సూచించారు. స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, ప్రజల ఆస్తులు, ప్రకృతి పరిరక్షణ కోసం చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు దామినేటి కేశవులు, చిన్ని యాదవ్, మొగరాల హరిప్రసాద్‌రెడ్డి, కె. పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంచేడు వీరుల పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

భూపతి.మోహన్ సాయి

(ప్రజా సీమ)

కారంచేడు రుధిర క్షేత్రం వద్ద అమర వీరులకు బహుజన నాయకులు భూపతి మోహన్ సాయి ఘనంగా నివాళులర్పించారు. అమరుల స్మారక స్థూపం వద్ద పుష్ప గుచ్ఛాలు సమర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భూపతి మోహన్ సాయి మాట్లాడుతూ.. కారంచేడు అమరుల త్యాగం సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారు. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బహుజన సమాజం ఐక్యంగా ఉండి సామాజిక హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అమర వీరులకు నివాళులర్పించారు...



# ఢిల్లీలో డీ-రిజిస్టర్ చేసిన వాహనాల కొనుగోలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-ఒక వాహనం స్వాధీనం- తిరుపతి జిల్లా రవాణా శాఖ హెచ్చరిక

(ప్రజా సీమ)

ప్రజలు పాత వాహనాలు కొనుగోలు చేసే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా రవాణా శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఇటీవల ఢిల్లీలో డి-రిజిస్టర్ చేయబడిన వాహనాలను కొందరు వ్యక్తులు ఇతర రాష్ట్రాలకు తీసుకువచ్చి, నకిలీ లేదా తప్పుడు పత్రాల ఆధారంగా చట్టబద్ధమైన వాహనాలుగా చూపిస్తూ విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుతోంది. డి రిజిస్టర్ అయిన ఢిల్లీ వాహనాన్ని మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్ రావు స్వాధీనం చేసుకొని మంగళం డిపోకు తరలించారు. ఇటువంటి వాహనాలను కొనుగోలు చేయడం వల్ల కొనుగోలుదారులు చట్టపరమైన, ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. సుప్రీం కోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్ మరియు సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ఢిల్లీలో 10 సంవత్సరాలు పూర్తి చేసిన డీజిల్ వాహనాలు మరియు 15 సంవత్సరాలు పూర్తి చేసిన పెట్రోల్ వాహనాలు డీ-రిజిస్టర్ చేయబడు తున్నాయి. ఒకసారి అధికారికంగా డీ-రిజిస్టర్ చేసిన వాహనాలకు సాధారణంగా తిరిగి రిజిస్ట్రేషన్ పొందే అవకాశం ఉండదు. అందువల్ల వాహనం కొనుగోలు చేసే ముందు సంబంధిత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, డి రిజిస్టర్ చేయ బడిన వాహనాలు తనిఖీల్లో గుర్తించబడినట్లైతే మోటార్ వాహనం చట్ట ప్రకారం ఆ వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వాహన కొనుగోలు దారులు అప్రమత్తంగా ఉండి ఇటువంటి అక్రమ లావా దేవీలకు దూరంగా ఉండాలని రవాణా శాఖ ఈ విషయం లో హెచ్చరిస్తోంది. వాహనం రిజిస్ట్రేషన్ స్థితిని PARI-VAHAN.GOV.IN పోర్టల్ ను ఉపయోగించి సిటిజెన్ లాగిన్ ద్వారా పరిశీలించుకొనవచ్చును. అసలు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, యాజమాన్య వివరాలు, పన్ను చెల్లింపులు మరియు ఇతర పత్రాలను ధ్రువీకరించు కొనవచ్చును. ఢిల్లీ లేదా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పాత వాహనాల విషయంలో సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో నిర్ధారణ చేసుకోవాలి. అనుమానాస్పదంగా తక్కువ ధరకు విక్రయించే వాహనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. వాహన కొనుగోలుదారులు సరైన ధ్రువీకరణ చేసుకొనకుండా వాహనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని, అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ సూచిస్తోంది. అనుమానాస్పద వాహనాల సమాచారం తెలిసిన వెంటనే సమీప రవాణా శాఖ కార్యాలయానికి లేదా పోలీసు శాఖకు తెలియజేయాలని కోరుతోంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma